
విజయ చిహ్నం చూపిస్తున్న సీఎం కేసీఆర్


మేడ్చల్ ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన జనం

# సిటీలో మరో లక్ష ఇండ్లు

## మేడ్చల్ ఓ మినీ ఇండియా
## ఇక్కడి ప్రజలు చైతన్యవంతులు

### విస్తరిత ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక బడ్జెట్
### మేడ్చల్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్


వేదికపై ఎమ్మెల్యే వివేకానంద్, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్, మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి, పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి తదితరులు

'మేడ్చల్, ఉప్పల్, కుత్బుల్లాపూర్, ఎల్బీనగర్ నియోజకవర్గాలు మినీ భారతదేశం.. అన్ని రాష్ట్రాలతో పాటు, మన రాష్ట్రప్రజలు ఈ ప్రాంతంలో నివసిస్తున్నారు. ఈ ప్రాంతాలు ప్రతీ సంవత్సరం విస్తరిస్తుంటాయి. ఇందుకు అనుగుణంగా ఎప్పటికప్పుడు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక బడ్జెట్‌ను రూపొందిస్తాం' అని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారు. బుధవారం మేడ్చల్ ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగించారు. హైదరాబాద్‌ను ఆనుకుని ఉన్న మేడ్చల్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించారు. పేదలకు లక్షల రూపాయలు విలువజేసే డబుల్ బెడ్రూం ఇండ్లను నిర్మించి పూర్తి ఉచితంగా అందజేస్తున్నామన్నారు. రూ.40 -50 లక్షలు విలువ జేసే ఇండ్లను ఒక్క రూపాయి తీసుకోకుండా అందజేశామని, ఈ కీర్తి ఒక్క తెలంగాణ రాష్ట్రానికే దక్కిందని చెప్పారు. మేడ్చల్ నియోజకవర్గంలోనే 26వేల ఇండ్లను నిర్మించి ఇచ్చామన్నారు. నగరంలో మరో లక్ష డబుల్ బెడ్రూం ఇండ్లను కట్టిస్తామన్నారు. ఒక్క మేడ్చల్ నియోజకవర్గంలో రూ.350 కోట్లతో మంచినీటి వసతిని కల్పించామన్నారు. మంత్రి మల్లారెడ్డిని మరోసారి గెలిపించాలని కోరారు. మేడ్చల్ జిల్లాను అన్ని రకాలుగా అభివృద్ధి చేసే బాధ్యతను తాను తీసుకుంటానని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు.


సీఎం కేసీఆర్‌కు స్వాగతం పలుకుతున్న మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యే వివేకానంద్, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, నవీన్‌కుమార్, చిత్రంలో ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్


ప్రసంగిస్తున్న సీఎం కేసీఆర్, చిత్రంలో మేడ్చల్ అభ్యర్థి, మంత్రి మల్లారెడ్డి


వీర తిలకం దిద్ది.. హారతి ఇచ్చి..



సభా వేదికపై బీఆర్ఎస్ శ్రేణులు


గెలుపు బీఆర్ఎస్‌దేనంటూ.. మద్దతు తెలుపుతూ..